**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ
తేదీ : ఫిబ్రవరి 25, 2016

ప్రచురణార్థం/ప్రసారార్థం :

**అమెరికాలో భారత ఉద్యోగులకు రక్షణ కల్పించాలి.**

**సిపిఐ(యం) డిమాండ్.**

రిపబ్లికన్ పార్టీ తరపున పోటీ చేసిన ట్రంప్ ఎన్నికలలో జాతి విద్వేషాన్ని, మత ద్వేషాన్ని రెచ్చగొట్టారు. ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న అమెరికా ఉపాధి సమస్యతో సతమతమవుతున్న నేపథ్యంలో ఈ దురహంకార ప్రచారం సామరస్య వాతావరణాన్ని విచ్ఛిన్నం చేసింది. ఈ కలుషిత వాతావరణానికి నేడు ప్రభుత్వం తోడై అమెరికాలో భారతీయులకు రక్షణ లేకుండా చేసింది. హెచ్1బి వీసాల మీద ప్రభుత్వం విధించిన షరతులు కొందరి ఉపాధిని దెబ్బ కొట్టింది. విద్వేషాల పర్యవసానమే అమెరికాలో నిన్న చనిపోయిన కూచిభొట్ల శ్రీనివాసరావు సహా భారతీయ ఉద్యోగులు కాల్చి చంపబడడం. మూడు లక్షల మంది ఉద్యోగులు అమెరికా నుండి గెంటి వేయబడతారన్న వార్త వారిని తీవ్ర ఆందోళనకు గురి చేస్తే బిడ్డల భవిష్యత్తు గురించి గంపెడాశలతో ఎదురు చూస్తున్న తల్లిదండ్రులు ఆందోళనకు హద్దులు లేకుండా పోయాయి. దేశం కాని దేశంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాని ఆందోళన అందరిని వెంటాడుతోంది.

జాతి వైషమ్యాలు, మత విద్వేషాలు ప్రజాస్వామ్యం మనుగడకు ప్రమాదం. ఎంతో కాలం నుండి అనేక జాతుల వారు వివిధ దేశాల నుండి వచ్చి అమెరికాలో స్థిరపడ్డారు. నిరుద్యోగ సమస్య తీవ్ర రూపం దాల్చిన ఫలితంగా ఈ విద్వేషాలు హద్దు మీరుతున్నాయి. వైషమ్యాల్ని, విద్వేషాలను ఖండించాలి. ఆ స్థానంలో సామరస్యాన్ని నెలకొల్పడానికి  అందరూ శక్తి కొలదీ కృషి చేయాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ వంతు ప్రయత్నం వెంటనే చేయాలి. భారతీయ ఉద్యోగులకు రక్షణ కల్పించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలి.

ట్రంప్ విధానాలకు నిరసనగా అమెరికాలో ఉన్న భారతీయులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(యం) ఆధ్వర్యంలో బందరురోడ్డులో దిష్టిబొమ్మ దగ్ధం జరిగింది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి